మీ గళం.. మా కలం...!

# నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను

సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం

Ph: 93474 45050

రంగా రెడ్డి సంపుటి : 12 సంచిక :357 ఎడిటర్: గొడిశాల సోమయ్య శనివారం 18-05-2024 పేజీలు :4 వెల : 2రూ


## నేటి నుంచి తెలంగాణ కేబినెట్ సమావేశాలు

నమస్తే హైదరాబాద్ : రాష్ట్ర సచివాలయంలో మే 18వ తేదీన తెలంగాణ కేబినెట్ సమావేశం కానుంది , రైతు రుణమాఫీతోపాటు, రాష్ట్ర ఆదాయం పెంపు, వర్షాకాల సీజన్ లో చేపట్టాల్సిన చర్యలపై కేబినెట్ ప్రధానంగా చర్చించనుంది. ముఖ్యంగా రెండు తెలుగు రాష్ట్రాల మధ్య అపరిష్కృతంగా ఉన్న అంశాలపై కేబినెట్ కీలక నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నట్లు చర్చ జరుగుతుంది.మే 18వ తేదీ శనివారం సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన తెలంగాణ కేబినెట్ సమావేశం కానుంది. లోక్‌సభ ఎన్నికల కారణంగా కేబినెట్ సమావేశం నిర్వహించక చాలా రోజులు అయ్యింది. దీంతో ఈ కేబినెట్‌లో పలు కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉందని తెలుస్తోంది. ముఖ్యంగా రాష్ట్ర పునర్విభజన జరిగి పదేండ్లు పూర్తి కానుండటంతో, పునర్విభజన చట్టానికి సంబంధించి పెండింగ్ లో ఉన్న అంశాలు, తెలంగాణ, ఏపీ మధ్య అపరిష్కృతంగా ఉన్న అంశాలపై కేబినేట్? లో చర్చించనున్నారు. 9,10 షెడ్యూల్ లోని ఆస్తులపై కేబినెట్ కీలక నిర్ణయం తీసుకోనున్నట్లు సమాచారం.అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఆగస్ట్ 15లోపు రైతుల రుణమాఫీ చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించింది. రుణమాఫీ కోసం దాదాపు రూ. 40 వేల కోట్లు అవసరం కాగా, అందుకు సంబంధించిన నిధుల సమీకరణపై కేబినెట్‌లో చర్చించనున్నారు. ఇందుకు సంబంధించి రైతు కార్పోరేషన్ ఏర్పాటు చేసే ఆలోచనలో ప్రభుత్వం ఉంది..దీంతో ఈ



సమావేశంలోనే రైతు కార్పోరేషన్ పై నిర్ణయం తీసుకోనుంది. అలాగే ధాన్యం కొనుగోళ్ల పురోగతిని కేబినెట్ సమీక్షించనుంది. జూన్ నెల అరంభం నుంచి ఖరీఫ్ పంట సీజన్ ప్రారంభం కానున్న నేపథ్యంలో విత్తనాలు, ఎరువులు, నీటి ప్రణాళికపై చర్చ జరుగనుంది. పెరిగిన ఖర్చుకు తగ్గట్టుగా రాష్ట్ర ఆదాయం పెంచుకోవాలని తెలంగాణ ప్రభుత్వం భావిస్తోంది. ఇందుకు సంబంధించి ఆదాయ మార్గాలను వెతికే పనిలో పడింది రాష్ట్ర సర్కార్. రిజిస్ట్రేషన్ ఛార్జీల పెంపుతో పాటు వనరుల సమీకరణకు తీసుకోవలసిన చర్యలపై కేబినెట్‌లో చర్చిస్తారు. కుంగిపోయిన మేడిగడ్డ, అన్నారం బ్యారేజీల రిపేర్లకు సంబంధించి నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ ఇటీవలే మధ్యంతర నివేదికను ప్రభుత్వానికి సమర్పించింది. దీంతో నివేదికలోని సిఫారసులు, తదుపరి చేపట్టాల్సిన కార్యాచరణపై ఈ సమావేశంలో చర్చించాలని కేబినెట్ నిర్ణయించే అవకాశముంది.జూన్ నెల నుంచి కొత్త విద్యాసంవత్సరం ఆరంభంకానుండడంతో స్కూల్స్, కాలేజీల ప్రారంభానికి ముందే తీసుకోవల్సిన జాగ్రత్తలపై కేబినెట్‌లో చర్చించనున్నారు. ఇవే కాకుండా చాలా రోజులుగా పెండింగ్ లో ఉన్న మరికొన్ని అంశాలను కేబినెట్‌లో చర్చించనున్నారని సమాచారం.

## కేఏ పాల్‌పై చీటింగ్ కేసు నమోదు



నమస్తే హైదరాబాద్ : హైదరాబాద్: ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్‌పై పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో చీటింగ్ కేసు నమోదు అయింది. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు- 2023లో తనకు ఎల్బీనగర్ ఎమ్మెల్యే టికెట్ ఇస్తానని చెప్పి కేఏ పాల్ మోసగించారంటూ అందిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. టికెట్ ఇస్తానని కేఏ పాల్త న నుంచి రూ.50 లక్షలు తీసుకున్నాడని రంగారెడ్డి జిల్లాకు చెందిన కిరణ్ కుమార్ అనే వ్యక్తి ఫిర్యాదు మేరకు ఈ కేసు నమోదు అయింది.రూ.30 లక్షలు ఆన్‌లైన్‌లో చెల్లించానని, మిగిలిన రూ.20 లక్షలను పలు దఫాలుగా చెల్లించినట్లు ఫిర్యాదు పేర్కొన్నాడు. కిరణ్ కుమార్ ఫిర్యాదు మేరకు కేఏ పాల్‌పై చీటింగ్ కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

## ఆ అభ్యర్థిని డిస్‌క్వాలిఫై చేయాలి..



నమస్తే హైదరాబాద్ : హైదరాబాద్: తెలంగాణ సీఈఓ వికాస్ రాజ్‌ను బీజేపీ మెదక్ పార్లమెంట్ అభ్యర్థి రఘునందన్ రావు శుక్రవారం కలిశారు. లోక్‌సభ ఎన్నికల్లో మెదక్ బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డిని డిస్‌క్వాలిఫై చేయాలని సీఈఓకు ఫిర్యాదు చేశారు. ఈ ఎన్నికల్లో ఒక్కో ఓటర్‌కు ఆయన రూ. 500లు పంపిణీ చేశారని ఆరోపించారు. ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా స్థానిక పోలీసులు ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నించారు.

## రాజ్యాంగాన్ని మార్చేందుకు మోదీ కసరత్తు : రాహుల్ గాంధీ



నమస్తే హైదరాబాద్ : కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ, ఎస్పీ చీఫ్ అఖిలేష్ యాదవ్ యూపీలోని అమేథిలో శుక్రవారం కాంగ్రెస్ అభ్యర్థి కేఎల్ శర్మకు మద్దతుగా ఏర్పాటైన ర్యాలీలో పాల్గొన్నారు. ర్యాలీని ఉద్దేశించి రాహుల్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ రాజ్యాంగాన్ని మార్చేందుకు పూనుకున్నారని ఆరోపించారు. మే 20న ఐదో దశ ఎన్నికల్లో భాగంగా అమేథిలో పోలింగ్ జరగనుంది. తాను 42 ఏండ్ల కిందట తన తండ్రి రాజీవ్ గాంధీతో కలిసి తొలిసారి ఇక్కడకు వచ్చానని రాహుల్ గుర్తుచేసుకున్నారు.తాను రాజకీయాల గురించి ఓనమాలు నేర్చుకుంది అమేథి గడ్డపైనేనని అన్నారు. ఆ సమయంలో అమేథిలో రోడ్లు లేవని, ఎలాంటి అభివృద్ధి లేదని చెప్పారు. ఇక్కడి ప్రజలకు, తన తండ్రికి మధ్య ప్రేమ, ఆప్యాయతలను తాను ప్రత్యక్షంగా చూశానని చెప్పారు. రాయ్‌బరేలి నుంచి పోటీ చేస్తున్నానని మీరు భావించవద్దని, తానెన్నడూ ఇక్కడి వాడినేనని అన్నారు.

2లో

## పంట నష్టపోయిన రైతుల కోసం..

### మంత్రి తుమ్మల కీలక ఆదేశాలు



నమస్తే హైదరాబాద్ : ైాదరాబాద్: వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కీలక ఆదేశాలు జారీ చేశారు. తెలంగాణ సచివాలయంలోని తన ఛాంబర్‌లో వ్యవసాయ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. మార్కెంటింగ్,జౌలి, ఆహార శుద్ధి ఏర్పాట్లు, అకాల వర్షాలు, పంట నష్టాలపై మంత్రి సమీక్షించారు. తెలంగాణకు తలమానికంగా నిలిచిన కోహెడ ఫ్రూట్ మార్కెట్ నుంచి అంతర్జాతీయంగా పండ్ల ఎగుమతులు జరిగేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఖమ్మం వ్యవసాయ మార్కెట్ యార్డ్‌ను అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా ఆధునీకికరించాలని సంబంధిత అధికారులను మంత్రి ఆదేశించారు. టెక్స్‌కో సంస్థ ద్వారా రాష్ట్రంలోని శానిటరీ, నాపికిన్‌ల తయారీ యూనిట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. అకాల వర్షాలతో రైతులు పంట నష్టపోకుండా ఉండేందుకు ప్రతి జిల్లాలోనూ ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేయాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కీలక ఆదేశాలు జారీ చేశారు.

## టీఎస్ ఇక టీజీ..



నమస్తే హైదరాబాద్ : తెలంగాణ సంక్షిప్త పదాన్ని టీఎస్ బదులుగా టీజీగా మారుస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు సీఎస్ శాంతికుమారి శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. జీవోలు, నోటిఫికేషన్లు, నివేదికలు, లెటర్ హెడ్‌లలో టీజీగానే ఉండాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ప్రభుత్వ శాఖలు, సంస్థలు, అటానమస్ విభాగాలన్నీ ఇదే పాటించాలని ఆదేశాలు జారీ చేశారు.

## తెలుగు రాష్ట్రాలకు కుండపోతే..



నమస్తే హైదరాబాద్ : తెలుగు వాతావరణశాఖ. రానున్న వర్షాలు కురుస్తాయంటూ ఎల్లో హెచ్చరిక జారీచేసింది. వర్షాలు కురుస్తాయని రోజులపాటు కుండపోత వాతావరణ శాఖ ఆనుకుని ఉపరితల ద్రోణి కోస్తాంధ్రలో మోస్తరు నుంచి రాష్ట్రాలను అలర్ట్ చేసింది ఐదురోజుల పాటు భారీ హెచ్చరించింది. పలు జిల్లాల్లో ఉరుములతో కూడిన భారీ పేర్కొంది. ఏపీలో ఐదు వానలు కురుస్తాయని హెచ్చరించింది. కోస్తాంధ్రను ఏర్పడటం కారణంగా భారీ వర్షాలు కురుస్తాయని చెప్పింది వాతావరణశాఖ. దీంతో ఇవాళ ప్రకాశం, నెల్లూరు, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి, కడప, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాలో భారీ వర్షం కురిసే అవకాశం ఉందని తెలిపింది వాతావరణశాఖ. ఆయా ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం పడే ఛాన్స్ ఉందని చెప్పింది.అక్కడక్కడా పిడుగులు పడే అవకాశం. నైరుతి రుతుపవనాలు ఈనెల 19 నాటికి దక్షిణ అండమాన్ సముద్రం, ఆగ్నేయ బంగాళాఖాతంలోని కొన్ని ప్రాంతాలు, నికోబార్ దీవులలోకి ప్రవేశించే అవకాశం ఉందని తెలిపింది. దక్షిణ అంతర్గత కర్ణాటక నుండి

2లో

# తెలుగు రాష్ట్రాలకు కుండపోతే..

తూర్పు విదర్భ వరకు సగటు సముద్ర మట్టానికి 0.9 కి.మీ ఎత్తులో ఉన్న ద్రోణి బలహీన పడటం కారణంగా.. ఆంధ్రప్రదేశ్, యానాంలో దిగువ ట్రోపో ఆవరణములో ఆగ్నేయ గాలులు వీస్తున్నాయని పేర్కొంది. దీని ప్రభావంతో పలు జిల్లాల్లో తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్ని చోట్ల కురిసే అవకాశముంది. గంటకు 40 నుంచి50 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉంది తెలిపింది వాతావరణశాఖ.

# రాజ్యాంగాన్ని మార్చేందుకు మోదీ కసరత్తు : రాహుల్ గాంధీ

ఈ ఎన్నికలు ఎంతో కీలకమైనవని, తాము రాజ్యాంగాన్ని తిరగరాస్తామని, దాన్ని విసిరిపారేస్తామని తొలిసారిగా ఓ రాజకీయ పార్టీ, ఆ పార్టీ నేతలు బాహాటంగా చెబుతున్నారని అన్నారు. మన రాజ్యాంగం గాంధీజీ, అంబేద్కర్, నెహ్రూ సహా దేశ పౌరులందరి వారసత్వమని రాజ్యాంగ ప్రతిని చూపుతూ రాహుల్ గాంధీ పేర్కొన్నారు. ఈ ర్యాలీకి కాంగ్రెస్ నేత కేసీ వేణుగోపాల్, రాజస్థాన్ మాజీ సీఎం అశోక్ గెహ్లాట్ హాజరయ్యారు.

# పిడుగుపాటుకు బర్రె మృతి



నమస్తే హైదరాబాద్ (పాలకుర్తి ప్రతినిధి): పాలకుర్తి మండలం హరిజన కాలనీ గ్రామపంచాయతీ చెందిన ఐలేని దేవేందర్ రావుకు చెందిన బర్రె పిడుగుపాటుకు గురై మృతి చెందింది. గురువారం రాత్రి కురిసిన అకాల వర్షాలకు పిడుగు పడింది. ఏంటి ఆరుబయట కట్టేసిన భార్యపై పిడుగు పడడంతో అక్కడికక్కడే మృతి చెందింది. చనిపోయిన బర్రె విలువ సుమారు 70000 ఉంటుందని బాధితుడు దేవేందర్రావు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం పరిహారమిచ్చి ఆదుకోవాలని బాధితుడు కోరారు.

# భవిష్యత్తును ఊహించిన ప్రవక్త పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి.

-సాధారణ జీవనశైలికి,దైవభక్తికి ప్రసిద్ధి పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి.

-భవిష్యత్తు,ప్రవచనాల సంకలనం ఆయన “కాలాజ్ఞానం”

-అతని ప్రవచనాలు,దైవిక శక్తులకు నిదర్శనం.

-ఆయన బోధనలు ధర్మబద్ధమైన జీవితానికి మార్గనిర్దేశం.

-బోధనలు భగవంతుని పట్ల భక్తి,ధర్మబద్ధమైన జీవితాన్ని గడపడం నేర్పిస్తాయి

-పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆరాధన మహోత్సవాలపై ప్రత్యేకం



నమస్తే హైదరాబాద్ (పాలకుర్తి ప్రతినిధి):పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి జీవితం , బోధనలను అన్వేషిస్తాము మరియు అతని అత్యంత ప్రసిద్ధ ప్రవచనాలలో కొన్నింటిని పరిశీలిస్తాము. హిందూమతంపై అతని ప్రభావాన్ని మరియు ఆధునిక కాలంలో అతని అంచనాల ఔచిత్యాన్ని కూడా చర్చిస్తాము.పోతులూరి వీర బ్రహ్మేంద్ర స్వామి జీవితం , బోధనలు పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి భారతదేశంలోని ఆంధ్ర ప్రదేశ్‌లోని పోతులూరు గ్రామంలో జన్మించారు.అతను భక్తుడైన హిందువు, తన జీవితంలో ఎక్కువ భాగం వేదాలు,ఉపనిషత్తులు మరియు ఇతర పవిత్ర గ్రంథాలను అధ్యయనం చేస్తూ గడిపాడు.అతను ప్రతిభా వంతుడైన కవి,భవిష్యత్తు గురించి ప్రవచనాల సంకలనం అయిన “కాలజ్ఞానం”తో సహా అనేక పుస్తకాలు మరియు పద్యాలను కూడా రాశాడు.పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి తన సాధారణ జీవనశైలికి మరియు దైవభక్తికి ప్రసిద్ధి చెందారు.అతను ధ్యానం మరియు ప్రార్థనలలో ఎక్కువ సమయం గడిపాడు మరియు అతను తరచుగా తన గ్రామం చుట్టూ ఉన్న అడవులు మరియు కొండలలో చాలా దూరం నడిచేవాడు.అతను వైద్యం చేసేవాడు మరియు చాలా మందికి వివిధ వ్యాధులను నయం చేసినట్లు చెబుతారు.పోతులూరి వీర బ్రహ్మేంద్ర స్వామి.పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి 17వ శతాబ్దంలో భారతదేశంలోని ఆంధ్ర ప్రదేశ్‌లో నివసించిన హిందూ ఆధ్యాత్మికవేత్త, సాధువు మరియు కవి. అతను తన ప్రవచనాలు మరియు అంచనాలకు ప్రసిద్ధి చెందాడు, వీటిలో చాలా ఆధునిక కాలంలో నిజమయ్యాయి.అతని అనుచరుల ప్రకారం, అతను భవిష్యత్తును చూడగలిగాడు మరియు శతాబ్దాల తరువాత జరిగే సంఘటనలను అంచనా వేయగలిగాడు.

పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ప్రవచనాలు.....

పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి భవిష్యత్తు గురించిన అంచనాలకు ప్రసిద్ధి చెందారు.వాటిలో చాలా ఆధునిక కాలంలో నిజమ య్యాయి.శ్రీ మహావిష్ణువు చివరి అవతారమైన కల్కి అవతారం భూమిపైకి వస్తుందని పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి అంచనా వేశారు.హిందూ పురాణాల ప్రకారం, కలియుగం చివరిలో కల్కి అవతారం కనిపిస్తుంది,ఇది చీకటి మరియు గందరగోళ కాలం,క్రమాన్ని పునరుద్ధరించడానికి మరియు జ్ఞానోదయం యొక్క కొత్త యుగానికి దారి తీస్తుందని ఆనాడే చెప్పారనే దాంట్లో ఎలాంటి సందేహం లేదనే చెప్పవచ్చు..అతని బోధనలు భగవంతుని పట్ల భక్తి మరియు ధర్మబద్ధమైన జీవితాన్ని గడపడం యొక్క ప్రాముఖ్యతను నొక్కిచెప్పాయి మరియు హిందూ మతంపై అతని ప్రభావం నేటికీ చూడవచ్చు.పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి అంచనాలు నిజమవుతాయో లేదో చూడాలి, అయితే ఆయన బోధనలు అన్ని మతాల ప్రజలకుస్ఫూర్తినిస్తూ,మార్గదర్శకంగా నిలుస్తూనే ఉన్నాయి.అతని వారసత్వం విశ్వాసం యొక్క శక్తిని మరియు ఒక వ్యక్తి యొక్క పదాలు మరియు పనుల యొక్క శాశ్వత ప్రభావాన్ని గుర్తు చేస్తుంది.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి ప్రేమేందర్ రెడ్డిని గెలిపించండి



నమస్తే హైదరాబాద్ (పాలకుర్తి ప్రతినిధి): వరంగల్, ఖమ్మం, నల్లగొండ పట్టభద్రుల శాసనమండలి ఉప ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రభారీ కసిరెడ్డి భాస్కర్ రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం రోజు పాలకుర్తి నియోజకవర్గ కార్యాలయంలో ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్ సభాధ్యక్షతన ఏర్పాటు చేయడంజరిగింది.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ముప్పై సంవత్సరాలుగా నమ్మిన సిద్ధాంతం కోసం నిస్వార్థంగా కృషి చేస్తున్న గుజ్జుల ప్రేమేందర్ రెడ్డిని గెలిపిస్తే మండలిలో నిరుద్యోగుల పక్షాన, విద్యార్థుల పక్షాన, విద్యారంగం పట్ల కొనసాగుతున్న వివక్ష పై ప్రభుత్వం తో కొట్లాడే అవకాశం ఉంటుంది అని తెలిపారు.మేధావులు, నిరుద్యోగులు, విద్యార్థులు విజ్ఞతతో ఆలోచించి ప్రజల పక్షాన నిలబడి కొట్లాడే ప్రశ్నించే గొంతుక అయిన గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి గారిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ఈసమావేశంలో జిల్లా ఉపాధ్యక్షుడు దొంగరి మహేందర్, జిల్లా కార్యదర్శులు మోడపల్లి సోమన్న, సాయిని ఝాన్సీ,గడ్డం నరేందర్, జిల్లా నాయకులు కమ్మగాని శ్రీకాంత్, నవీన్ రెడ్డి, వివిధ మండల అధ్యక్షులు పల్లె కుమార్,దుంపల సంపత్, బొచ్చు సురేష్, వడ్లకొండ రవి, బొమ్మనబోయిన సుధాకర్, ఉపేందర్, సత్తెన్న, బూత్ కోఆర్డినేటర్ లు ముంజాల శ్రీనివాస్, అనిల్, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

# తడిసిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలి

## -జడ్పీటిసి పుస్కూరి శ్రీనివాసరావు



నమస్తే హైదరాబాద్ (పాలకుర్తి ప్రతినిధి): కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర రైతాంగాన్ని ఆదుకోవాలని పాలకుర్తి జడ్పీటిసి పుస్కూరి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన పాలకుర్తిలో విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర రైతాంగాన్ని ఆదుకోవడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. అకాల వర్షాలకు తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. సకాలంలో ధాన్యాన్ని కొనుగోలు చేయకపోవడం



వలనే వర్షాలకు దాన్యం తడిసిందన్నారు. దీంతో రైతాంగం తీవ్రంగా నష్టపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం సకాలంలో కొని రైతులను ఆదుకోవాలని సూచించారు. రైతులకు 500 రూపాయల బోనస్ ఇస్తామని ఎన్నికల వాగ్దానం చేసి ఇప్పుడు బోనస్ ఇవ్వకుండా మోసం చేస్తున్నారని ఆరోపించారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభం కాబోతున్న యాసంగి సీజన్ కు సంబంధించిన రైతు భరోసా చెల్లించకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనం అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రైతు భరోసా ఇస్తామని చెప్పి బిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన రైతుబంధునే చెల్లించలేక పడుతుందని అన్నారు. రైతు భరోసాను వెంటనే రైతుల ఖాతాలోకి వేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా క్రింద ఎకరాకు రూ.15000 చొప్పున ఖాతాల్లోకి జమ చేయాలని కోరారు. తడిసిన ధాన్యాన్ని వెంటనే పూర్తిస్థాయిలో కొనుగోలు చేయాలని, రైతు భరోసా చెల్లించాలని, రైతులకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# సోంపేల్లి మనోహర్ కుటుంబాన్ని పరామర్శించిన సద్దాం హుస్సేన్ .



దర్మసాగర్ (నమస్తే హైదారాబాద్) :వెలేర్ 13వ వార్డుకు చెందిన “సోంపెల్లి మనోహర్” (మహరాజ్) మరణించగా సద్దాంహుస్సేన్ విషయం తెలుసుకొని వారి మృతికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ భౌతికకాయానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించి అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబానికి అండగా ఉంటానని భరోసా కల్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో వారివెంట వేలేరు కాంగ్రెస్ పార్టీగ్రామశాఖ యూత్ ఉపాధ్యక్షులు అక్కలప్రశాంత్, యువనాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు, కుమారస్వామి, కృపాసాగర్,అజయ్,వినయ్,భాస్కర్ రాకేష్,రమేష్, సలీంమాలిక్ తదితరులు ఈ పరామర్శలో పాల్గొన్నారు .

# ఎస్సీ ఎస్టీ జాతీయ అధ్యక్షుడు బీ.యల్.భైరవ టీమ్ కి ఘన స్వాగతం



నమస్తే హైదరాబాద్ .(హనుమకొండ ప్రతినిధి) న్యూఢిల్లీ నుండి జైపూర్ మీటింగ్ వెళుతున్న ఎస్సీ ఎస్టీ జాతీయ అధ్యక్షుడు బీ.యల్.భైరవ టీమ్ మరియు సికింద్రాబాద్ డివిజన్ టీం రాజశేఖర్ డివిజన్ సెక్రటరీ,బీ.వీరన్న డివిజన్ ప్రెసిడెంట్ జోనల్ కోశాధికారి నాగేశ్వరరావు గార్లను కే.యన్.రావు డివిజన్ ఉపాధ్యక్షుడు ఆధ్వర్యంలో కాజీపేట లోని అన్ని బ్రాంచీల తరుపున కాజీపేట రైల్వేస్టేషన్ లో పూల మాలలు శాలువాలతో ఘన స్వాగతం పలికి సత్కరించారు.కార్యక్రమంలో ఆర్.కుమారస్వామి, ధన్రాజ్,జక్రయ్య, నరేష్, కిషన్, శ్రీనివాస్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# పీర్జాదిగూడ పర్వతాపూర్ రోడ్డు విస్తరణపై కాంగ్రెస్ సవితి తల్లి ప్రేమ ...

- గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో 26 కోట్లతో 4 లైన్ల రోడ్డు విస్తరణకు శంకుస్థాపన...
- కాంగ్రెస్ ప్రభుత్వంలో నిధుల కేటాయింపు నిల్....
- ప్రభుత్వ అలసత్వం తోనే వాహనదారులకు ఇక్కట్లు....
- కాంగ్రెస్ నాయకులు రోడ్డు పనులు వేగవంతం చేసేలా ప్రభుత్వాన్ని డిమాండ్ చేయాలని హితవు..
- రోడ్డు నిర్మాణ పనులను పాలకమండలి దగ్గరుండి పూర్తి చేయిస్తుంది....
- బీఆర్ఎస్ అధ్యక్షులు బండారి రవీందర్.



మేడ్చల్ జిల్లా, మేడిపల్లి (నమస్తే హైదరాబాద్): కాంగ్రెస్ ప్రభుత్వం నిధుల కేటాయింపులో అలసత్వం వల్లే హెచ్ఎండిఏ నిధులు రూ.26 కొట్లతో చేపట్టిన పీర్జాదిగూడ – పర్వతాపూర్ 4లైన్ల రోడ్డు విస్తరణ పనులు ఆలస్యం అవుతున్నాయని పీర్జాదిగూడ బీఆర్ఎస్ అధ్యక్షులు బండారి రవీందర్ ఆరోపించారు. నగరంలో పెరిగిన జనాభా, వాహనదారులకు మెరుగైన రవాణా వ్యవస్థ, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా రోడ్డు విస్తరణ చేపట్టాలనే సంకల్పంతో మేయర్ జక్క వెంకట్ రెడ్డి నేతృత్వంలోని పాలకమండలి రోడ్డు విస్తరణ ఆవశ్యకతను మాజీ మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ ను కలిసి వివరించడంతో 4 లైన్ల రోడ్డు విస్తరణకు హెచ్ఎండిఏ ద్వారా సుమారు రూ.26.32 కోట్లను మంజూరు చేయడంతో పాటు స్వయంగా కేటీఆర్ రోడ్డు విస్తరణ పనులకు శంకుస్థాన చేసారు.గత ప్రభుత్వంలోనే రోడ్డు విస్తరణ పనులు చకచక మొదలయ్యాయి. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకే రావడంతో పీర్జాదిగూడ పర్వతాపూర్ రోడ్డు విస్తరణ పనులకు బ్రేక్ పడింది. దీనికి ప్రధాన కారణం నిర్మాణ పనులకు అవసరమైన నిధులను విడుదల చేయకపోవడమేనని స్థానిక బీఆర్ఎస్ నాయకులు ఆరోపిస్తున్నారు. స్థానికంగా ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు అవగాహన రాహిత్యంతో ప్రభుత్వ అలసత్వం తోనే వాహనదారులకు ఇక్కట్లు పడుతుంటే నిధులు విడుదల చేయమని ప్రభుత్వాన్ని ప్రశ్నించాల్సింది పోయి కాంగ్రెస్ నాయకులు అధికారులపై ఒత్తిడి తేవడం హాస్యాస్పదంగా ఉందని ఏద్దేవా చేస్తున్నారు.

– రోడ్డు విస్తరణ పనుల వేగవంతంపై పాలకమండలి దృష్టి.

పీర్జాదిగూడ కమాన్ – పర్వతాపూర్ 4 లైన్ల రోడ్డు విస్తరణ పనులను పూర్తిచేసే విషయంలో పాలకమండలి కట్టుబడి ఉందని నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకోచ్చే విధంగా కృషి చేస్తామని, ప్రభుత్వం కూడా రోడ్డు విస్తరణకు అవసరమైన నిధులు త్వరగా విడుదల చేసి పెండింగ్ పనులను పూర్తి చేయాలని పీర్జాదిగూడ బీఆర్ఎస్ అధ్యక్షులు బండారి రవీందర్ డిమాండ్ చేశారు.రోడ్డు పనులు పూర్తి అయితే ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# మొహమ్మద్ రఫీయుద్దీన్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వజ్రేష్ యాదవ్



ఘట్కేసర్ మే 17 (నమస్తే హైదరాబాద్) మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మహమ్మద్ రఫీయుద్దిన్ జన్మదిన సందర్భంగా మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ టి పి సి సి ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ సమక్షంలో జన్మదిన శుభాకాంక్షలు తెలిపి, కేక్ కట్ చేసి శాలువా కప్పి సన్మానించడం జరిగింది.రఫీ యుద్దీన్ మాట్లాడుతూ జన్మదిన సందర్భంగా వచ్చిన ప్రతి ఒక్క నాయకుడికి కార్యకర్తలకు పేరు పేరునా నా యొక్క ధన్యవాదములు, వజ్రేష్ యాదవ్ అన్న వచ్చినందుకు నాకు ఎంతో సంతోషంగా ఉంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఘట్కేసర్ మాజీ సర్పంచ్ శ్రీ అబ్బసాని యాదగిరి యాదవ్, ఘట్కేసర్ మున్సిపల్ చైర్ పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్, ఘట్కేసర్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మామిళ్ళ ముత్యాల యాదవ్, జనరల్ సెక్రెటరీ బర్ల రాధాకృష్ణ ముదిరాజ్, కొంతం అంజిరెడ్డి, కౌన్సిలర్లు కడుపొల్ల మల్లేష్, కుతాడి రవీందర్, మామిళ్ల చిత్తారి, ఉల్లి ఆంజనేయులు, జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కొమ్మిడి శివ ప్రదీప్ రెడ్డి, ఇ డబ్ల్యూ ఎస్ కాలనీ అధ్యక్షులు కేశవపట్నం ఆంజనేయులు పంతులు, ప్రధాన కార్యదర్శి శశిధరన్, మైనార్టీ అధ్యక్షులు ఫారూఖ్ భాయ్, మైనార్టీ నాయకులు సిరాజ్ భాయ్ మరియు మహమ్మద్ అబ్దుల్ ఖయ్యూం, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సంజీవరెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు వెంకటనారాయణ, సల్లూరి నర్సింగరావు, జన చైతన్య సేవాసమితి ప్రధాన కార్యదర్శి సారా శ్రీనివాస్ గౌడ్ మరియు శివరాత్రి సురేష్, షోయబ్ తదితరులు పాల్గొన్నారు

# బిఆర్ఎస్ శ్రేణులపై పోలీసు వేధింపులు ఆపాలి



నమస్తే హైద్రాబాద్ సూర్యాపేట సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా బిఆర్ఎస్ నేతలు, కార్యకర్తలపై అక్రమ కేసులు, దాడులు,వేధింపులపై జిల్లా ఎస్పీ ని కలిసి వినతి పత్రం అందజేసిన పార్టి జిల్లా అధ్యక్షులు బడుగుల లింగయ్య యాదవ్‌లి బిఆర్ఎస్ న్యాయ విభాగం నేతలు, జతంగి, గొండ్రాల అశోక్, రాష్ట్ర నాయకులు ఒంటెద్దు నరసింహారెడ్డి రెడ్డి, నిమ్మల శ్రీనివాస్ గౌడ్‌సూర్యాపేట నియోజకవర్గం తొ పాటు జిల్లా వ్యాప్తంగా బి ఆర్ఎస్ నేతలు కార్యకర్తలపై జరుగుతున్న అక్రమ కేసులు,దాడులను , వేధింపులను వెంటనే ఆపివేయ్యాలని మాజీరాజ్యసభ సభ్యుడు, సూర్యాపేట జిల్లా బారాసా అధ్యక్షుడు బడుగుల లింగయ్య యాదవ్ డిమాండ్ చేశారు. గత కొంతకాలంగా జరుగుతున్న అధికార పార్టి ఆగడాలు, వారి ఆగడాలకు సహకరిస్తున్న పోలీస్ అధికారులపై చర్యలు తీసుకోవాలంటూ జిల్లా పోలీసు కార్యలయం లో ఎస్పీ రాహుల్ హెగ్డే ను కలసి వినతి పత్రం అందజేశారు. కొంతమంది పోలీసు అధికారులు ఉద్దేశ్య పూర్వకంగా బిఆర్ఎస్ నేతలను టార్గెట్ చేస్తూ అసభ్య పదజాలం తొ దూషిస్తున్నారని ఆరోపించారు. వివిధ పనుల పైన, గ్రామస్తులు తరుపున పోలీసు స్టేషన్ల కు వెళితే నిల్చోబెట్టి పరుష పదజాలంతో తో అవమానిస్తున్నారని ఆరోపించారు. చిన్న చితక విషయాలకు కేసులు కడుతూ ఇబ్బంధులకు గురి చేయడం మంచి పద్దతి కాదన్నారు.. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఒక్క రాజకీయ కేసు కూడా లేదన్నారు. వేధింపులు ఇలానే కొనసాగితే ఉద్యమం తప్పదని హెచ్చరించారు.ఇప్పటికైనా జిల్లా ఎస్పి గారు బిఆర్ఎస్ శ్రేణులపై జరుగుతున్న వేధింపుల విషయం లో జోక్యం చేస్కుని, నిబంధనలు అతిక్రమించిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

## వరల్డ్ హైపర్‌టెన్షన్ డే సందర్భంగా టిఎక్స్ ఆసుపత్రులు 3కె వాక్‌థాన్ నిర్వహించాయి




ఉప్పల్ మే 17 (నమస్తే హైదరాబాద్)మేడ్చల్ మల్కాజ్గిరి, ఉప్పల్, వరల్డ్ హైపర్‌టెన్షన్ డే సందర్భంగా టిఎక్స్ ఆసుపత్రులు హైపర్‌టెన్షన్ పై అవగాహన పెంచేందుకు 3కె వాక్‌థాన్‌ను నిర్వహించారు. డైరెక్టర్లు డాక్టర్ కీర్తికర్ రెడ్డి, డాక్టర్ దీపక్ రాజు, రవీంద్ర రామిరెడ్డి, మేనేజ్‌మెంట్ సభ్యులు నవ్య, శ్రీకాంత్ వొడ్నాల, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్, ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.కార్డియాలజీ బృందం, డాక్టర్ సరత్ చంద్ర, డాక్టర్ సుమీత్ సిన్హా, డాక్టర్ దీపక్ సహా, డాక్టర్ జె. శశి, డాక్టర్ ప్రుధ్వి, డాక్టర్ అవినాష్ దాల్, డాక్టర్ సోహైల్ సయ్యాద్ మరియు డాక్టర్ చంద్రకాంత్, ఈ రోజు(హైపర్ టెన్షన్ డే) ప్రాముఖ్యతను వివరించి, రక్త పోటు సంబంధిత మరియు ఆరోగ్యం కాపాడుకోవడానికి గాను తీసుకోవాల్సిన జాగ్రత్తలను ప్రజలతో పంచుకున్నారు.ఈ కార్యక్రమంలో టిఎక్స్ వైద్య బృందం, గ్లెన్మార్క్ ఫార్మాసిటికల్స్ సిబ్బంది, ఆసుపత్రి సిబ్బంది, మరియు స్థానిక సమాజ సభ్యులు పాల్గొని విజయవంతం చేశారు.

# రైతులను నిర్లక్ష్యం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

- రైతు రుణమాఫీ ఎలా చేస్తారో స్పష్టం చేయాలి :
- బి ఆర్ఎస్ పార్టీ నాయకుడుపల్ల సుందర్ రాంరెడ్డి



దేవరుప్పుల ( నమస్తే హైదరాబాద్) కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు సంబంధించిన అనేక విషయాలో పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నారని జిల్లా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు పల్ల సుందర్ రాంరెడ్డి నమస్తే హైదరాబాద్ పత్రికకు ప్రకటన తెలిపారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతుల సమస్యలను పూర్తిగా గాలికి వదిలేసింది. రాష్ట్రంలో పంట విస్తీర్ణం దిగుబడి గణనీయంగా తగ్గింది. మండలంలో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించనలేదు అసెంబ్లీ ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు రైతులకు వరి ధాన్యానికి మద్దతు ధరతో పాటు రూ. 500 బోనస్ వచ్చి కొనుగోలు చేస్తామని గొప్పలు చెప్పారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఓట్లు దండుకునేందుకు హామీల మీద హామీలు ఇచ్చింది. రైతులకు రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేస్తామని గొప్పలు చెప్పారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఉచిత విద్యుత్తును రోజురోజుకు నీరు గర్చుతుంది. రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతు రుణమాఫీ ఏ విధంగా చేయగలుగుతారనే విషయాన్ని స్పష్టం చేయకుండా. రాష్ట్ర ప్రభుత్వం రైతు సహకార రంగాన్ని పూర్తిగా నాశనం చేశారని మండిపడ్డారు . రాజకీయాలు పక్కకు పెట్టి రైతులు పండించిన వరి పంటకు గిట్టుబాటు ధరతో పాటు 500 రూపాయలు బోనస్ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన జిల్లా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు పల్ల సుందర్ రాంరెడ్డి .

# విద్యుత్ షాక్ కి గొర్రె మృతి

ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరిన గట్టయ్య



దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్) దేవరుప్పుల మండలంలోని సీతారాంపురం గ్రామానికి చెందిన గుంటి గట్టయ్య పొలం సమీపంలో గల ట్రాన్స్ఫార్మర్ వద్ద మేతమేస్తున్న గొర్రె శుక్రవారం విద్యుత్ షాక్ తో అక్కడికక్కడే మృతి చెందింది. గొర్రె యజమాని గట్టయ్య మాట్లాడుతూ. విద్యుత్ షాక్ తో మృతి చెందిన గొర్రె వద్ద ఏడుస్తూ తనకు జరిగిన నష్టానికి ప్రభుత్వం నష్ట పరిహారం ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.

# దంచి కొడుతున్న వానలు.. ఆగమైన అన్నదాతలు..



నమస్తే హైదరాబాద్ : పంట వేసిన దగ్గర నుంచి పంట చేతికి వచ్చేవరకు, చిన్నపాటి యుద్ధాన్ని చేసే రైతన్న.. తీరా పంట చేతికి వచ్చాక దళారుల దగ్గర పోరాడలేక ఓడిపోతున్నాడు. తాజాగా అకాల వర్షాలు రైతన్నను నిండా ముంచేస్తున్నాయి. చేతికందొచ్చిన పంట కళ్లెదుటే మట్టిపాలు కావడంతో గుండెలు బాదుకుంటున్నారు అన్నదాతలు. ఆరబోసిన ధాన్యం తడిసి ముద్దవడంతో భోరుమంటున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో పెద్దఎత్తున ధాన్యం వర్షార్పణమైంది. వానల నుంచి పంటను కాపాడుకోవడం కోసం పడరాని పాట్లు పడుతున్నారు రైతులు.దంచికొడుతున్న వానలు అన్నదాతలను నట్టేట ముంచాయి..నోటి కాడి బుక్క నీటిపాలడంతో రైతన్నలు దిగులుతో తలలు పట్టుకుంటున్నారు. కళ్ళాల్లో ఆరబోసిన ధాన్యం వరదల్లో కొట్టుకుపోతుంటే, రైతన్న గుండె చెరువు అవుతుంది. వరంగల్ ఉమ్మడి జిల్లాలో గతవారం రోజుల నుండి కురుస్తున్న వడగండ్ల వానల ప్రభావంతో వివిధ పంటలకు ఊహించిన విధంగా నష్టం వాటిల్లింది. వేసవిలో ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షం అన్నదాత గుండె చేరువయ్యేలా చేసింది. కరువు మేఘాలు వెక్కిరిస్తున్నా కష్టాలకు ఎదురీది పంటలు సాగు చేసిన రైతులు ఇప్పుడు తల్లడిల్లిపోతున్నారు.. పగబట్టిన ప్రకృతి రైతులు కుమిలి పోయేలా చేస్తోంది. చేతికి వచ్చిన పంట అమ్ముకునే సమయంలో దరిద్రపుగొట్టు వర్షాలు అన్నదాతలను నట్టేట ముంచాయి. వడగండ్ల వానలు రైతులకు ఊహించని విధంగా నష్టాన్ని కలిగిస్తున్నాయి. వడగండ్ల వానల ప్రభావంతో వరి పంటకు ఊహించని విధంగా నష్టం వాటిల్లింది..వరంగల్, ములుగు, మహబూబాబాద్, భూపాలపల్లి, జనగామ జిల్లాల్లో వరి పంట మొత్తం వర్శర్పణమైంది..ఇప్పటికే కోతలు పూర్తయి అమ్మకం కోసం రైతులు ఎదురుచూస్తున్నారు..

# సినిమా



## రామ్ చరణ్ కొత్త సినిమాపై క్రేజీ అప్డేట్..




గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ ప్రస్తుతం నటిస్తున్న సినిమా గేమ్ ఛేంజర్. పాన్ ఇండియా డైరెక్టర్ శంకర్ అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తున్న ఈ మూవీపై భారీ అంచనాలు ఉన్నారు. పొలిటికల్ నేపథ్యంలో రాబోతున్న ఈ సినిమాలో చెర్రీని ఎలా చూపించనున్నారనే సందేహాలు రోజుకు రోజుకు మరింత పెరుగుతున్నాయి. ఇందులో చరణ్ ద్విపాత్రాభినయం చేస్తున్న సంగతి తెలిసిందే. రాజకీయ నాయకుడిగా, ఐఏఎస్ అధికారిగా రెండు పాత్రలు పోషించనున్నాడు. ఈ సినిమాలో బాలీవుడ్ బ్యూటీ కియారా అద్వానీ, అంజలి, శ్రీకాంత్ కీలకపాత్రలు పోషిస్తున్నారు. చాలా కాలం క్రితమే ఈ మూవీ షూటింగ్ స్టార్ట్ అయినా.. ఇప్పటికీ కేవలం టైటిల్ పోస్టర్, జరగండి సాంగ్ మాత్రమే రిలీజ్ అయ్యియి. కానీ టీజర్ ఇంకా రిలీజ్ చేయలేదు. దీంతో గేమ్ ఛేంజర్ ప్రాజెక్ట్ అప్డేట్స్ పై అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉంటే.. గేమ్ ఛేంజర్ అనంతరం మరో కొత్త ప్రాజెక్ట్ స్టార్ట్ చేయనున్నారు చరణ్. ఉప్పెన మూవీ ఫేమ్ డైరెక్టర్ బుచ్చిబాబు సన దర్శకత్వంలో ఓ సినిమా చేయనున్న సంగతి తెలిసిందే. ఆర్సీ 16 వర్కింగ్ టైటిల్ తో రాబోతున్న ఈ సినిమాలో బాలీవుడ్ తార జాన్వీ కపూర్ కథానాయికగా కనిపించనుంది. కొద్ది రోజుల క్రితమే ఈ ప్రాజెక్ట్ పూజా కార్యక్రమాలు జరిగాయి. ఈ సినిమాకు ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నారు. ఉప్పెన వంటి బ్లాక్ బస్టర్ హిట్ సినిమాను తెరెకక్కించిన బుచ్చిబాబు ఈసారి చరణ్ తో ఎలాంటి మూవీ రూపొందించనున్నారని ఎదురుచూస్తున్నారు ఫ్యాన్స్. గోదావరి తీర ప్రాంతాల్లో ఈ మూవీని చిత్రీకరించనున్నారని తెలుస్తోంది. ఇదిలా ఉంటే ఆర్సీ 16 గురించి ఇప్పుడు ఓ ఇంట్రెస్టింగ్ న్యూస్ నెట్టింట చక్కర్లు కొడుతుంది. తాజా సమాచారం ప్రకారం ఆర్సీ 16 సినిమా రెగ్యూలర్ షూటింగ్ జూన్ నుంచి స్టార్ట్ కానున్నట్లు తెలుస్తోంది. జూన్ మొదటి వారం నుంచి చరణ్ ఈ ప్రాజెక్ట్ షూటింగ్ లో పాల్గొననున్నారని తెలుస్తోంది. ప్రస్తుతం ఈ సినిమాకు సంబంధించిన ప్రీ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. అలాగే ఈ ప్రాజెక్టుకు సంబంధించిన మరిన్ని వివరాలను త్వరలోనే ప్రకటించనున్నారు. ఇక ప్రస్తుతం చరణ్ నటిస్తోన్న గేమ్ ఛేంజర్ సినిమాను అక్టోబర్ 10న విడుదల చేయనున్నట్లు సమాచారం.

## చామదుంపలో ఉండే ఈ గుణం గుండె జబ్బులు రాకుండా అడ్డుకుంటుంది..!



విటమిన్ సి, విటమిన్ ఎ, విటమిన్ ఇ, విటమిన్ బి 6, ఐరన్, పొటాషియం, మెగ్నీషియం, జింక్ వంటి అనేక ముఖ్యమైన పోషకాలతో సమృద్ధిగా ఉన్న చామదుంపలు చాలా ఇళ్లలో ఇష్టంగా తింటారు. దాని రుచిని ఇష్టపడని వారు కూడా ఉన్నారు. మీరు కూడా అలాంటి వారిలో ఒకరైతే, ఈ రోజు మేము దాని ప్రయోజనాలను మీకు తెలియజేస్తాము. ఇది తెలిసిన తర్వాత మీరు తప్పక మీ ఆహారంలో భాగంగా చేర్చుకుంటారు. వేసవిలో బలహీనమైన రోగనిరోధక శక్తిని పెంచడంలో, అనేక శరీర సమస్యల నుండి ఉపశమనం పొందడంలో చామగడ్డను తినడం ఎలా ఉపయోగపడుతుందో తెలుసుకుందాం. హృదయాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి..

చామగడ్డలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. కాబట్టి దీని వినియోగం శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయిని నియంత్రించడంలో సహాయపడుతుంది. ఎక్కువ ఫైబర్ తినడం వల్ల గుండె సంబంధిత వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఒత్తిడి నుండి ఉపశమనం లభిస్తుందని అనేక అధ్యయనాలు చెబుతున్నాయి. మొత్తంమీద, దీనిని తినడం వల్ల మీ మొత్తం గుండె ఆరోగ్యానికి ప్రయోజనం చేకూరుతుంది. బరువు తగ్గడంలో ప్రయోజనకరంగా ఉంటుంది..

ఊబకాయంతో బాధపడేవారికి చామదుంపలు తీసుకోవడం చాలా ప్రయోజనకరంగా పనిచేస్తుంది. వేసవిలో దీనిని తినడం వల్ల జీర్ణక్రియ మందగిస్తుంది. అటువంటి పరిస్థితిలో మీకు ఎక్కువసేపు ఆకలి అనిపించదు. అదనపు కేలరీలను తీసుకోకుండా మిమ్మల్ని మీరు ఆపుకోగలుగుతారు. దీని ప్రభావం బరువులో కనిపిస్తుంది. ఈ విధంగా చామగడ్డను మీ ఆహారంలో భాగం చేసుకోవటం వల్ల బరువు తగ్గడానికి చాలా మంచిది.

**కళ్లకు మేలు చేస్తుంది..**

బీటా-కెరోటిన్, క్రిప్టోక్సాంటిన్ వంటి యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నందున చామగడ్డ తీసుకోవడం వల్ల మీ కళ్ళు ఆరోగ్యంగా ఉంటాయి. ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు రెటీనా దెబ్బతినకుండా కాపాడతాయి. కంటిశుక్లం ప్రమాదాన్ని కూడా తగ్గిస్తాయి. అటువంటి పరిస్థితిలో చిన్న వయస్సులోనే కంటి సంబంధిత సమస్యలు మిమ్మల్ని ఇబ్బంది పెట్టడం ప్రారంభించినట్లయితే, ఆహారంలో చామగడ్డను తరచుగా చేర్చుకోవడం మంచిది.


**కండరాలు, ఎముకలకు మేలు చేస్తుంది%**

%చామదుంప రెగ్యులర్ వినియోగం కండరాలు, ఎముకలను బలోపేతం చేయడంలో సహాయపడుతుంది . ఐరన్, కాపర్, మెగ్నీషియం, జింక్ వంటి అనేక పోషకాలు ఈ కూరగాయలలో ఉన్నాయి. ఇది ఎముకల ఆరోగ్యాన్ని ప్రోత్సహించడంతో పాటు, క్యాన్సర్ వంటి వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది.

**రోగనిరోధక శక్తిని పెంచుతాయి..**

చాలా మంది ప్రజలు వేసవిలో తక్కువ రోగనిరోధక శక్తితో పోరాడుతున్నారు. అటువంటి పరిస్థితిలో చామదుంపను రెగ్యూలర్‌గా తీసుకోవడం వల్ల రోగనిరోధక శక్తిని పెంచుతుంది. సీజన్‌తో పాటు పెరిగే ఇన్‌ఫెక్షన్లతో పోరాడడంలో శరీరానికి సహాయపడుతుంది. దీని వినియోగం విటమిన్ సి లోపాన్ని కూడా తొలగిస్తుంది. ఇది ఫ్రీ రాడికల్ డ్యామేజ్ నుండి మిమ్మల్ని రక్షిస్తుంది.

## మీకు ఈ ఆరోగ్య సమస్యలు ఉన్నాయా..?





వేసవి మార్కెట్‌లో రకరకాల జ్యూస్‌లు, శీతల పానీయాల విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. నిమ్మరసం, మజ్జిగ, చెరుకు రసం విరివిగా విక్రయిస్తున్నారు. చెరకు రసం తాగడానికి రుచిగా ఉండటమే కాకుండా ఆరోగ్యానికి కూడా ఎంతో మేలు చేస్తుంది. ఇందులో కార్బోహైడ్రేట్లు, కాల్షియం, ఐరన్, జింక్, మెగ్నీషియం, పొటాషియం వంటి అనేక పోషకాలు ఉన్నాయి. ఇది శరీరాన్ని చల్లబరుస్తుంది. శరీరంలో నీటి శాతాన్ని కాపాడుతుంది. ఇది అనేక వ్యాధులను నయం చేస్తుంది. ఇది జీర్ణక్రియకు సహాయపడుతుంది. ఎముకలను ఆరోగ్యంగా ఉంచుతుంది. మూత్రపిండాలను ఆరోగ్యంగా ఉంచుతుంది. ఇన్ని ప్రయోజనాలు ఉన్నప్పటికీ అందరూ చెరుకు రసం తాగకూడదు. ఎందుకంటే చెరకు రసం కొన్ని సమస్యలు ఉన్నవారికి ఇబ్బందులు తెచ్చిపెడుతుంది.

**నిద్రలేమి సమస్య:** మీరు నిద్రలేమితో బాధపడుతుంటే చెరుకు రసం తాగకూడదు. ఇందులో ఉండే పోలికోసనాల్ నిద్రను ప్రతికూలంగా ప్రభావితం చేస్తుంది. దీని కారణంగా మీరు నిద్రలేమి, ఒత్తిడి సమస్యలను ఎదుర్కోవచ్చు.


**రక్తంలో చక్కెర ఎక్కువగా ఉంటే చెరకు రసం తీసుకోకూడదు:** మధుమేహ వ్యాధిగ్రస్తులు చెరుకు రసం తాగకూడదు. ఇది తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్, అధిక గ్లైసెమిక్ కలిగి ఉంటుంది. దీని కారణంగా ఇది రక్తంలో చక్కెరను ప్రభావితం చేస్తుంది. చెరకు రసంలో చక్కెర శాతం ఎక్కువగా ఉంటుంది. 240 %ఎశ్రీ% చెరకు రసంలో దాదాపు 50 గ్రాముల చక్కెర ఉంటుంది. ఇది 12 టీస్పూన్లకు సమానం. దీన్ని తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు వేగంగా పెరుగుతాయి.

**ఊబకాయం సమస్య:** ఊబకాయంతో బాధపడేవారు చెరుకు రసాన్ని తీసుకోకూడదు. ఇది అధిక కేలరీల కంటెంట్‌ను కలిగి ఉంటుంది. కాబట్టి దీన్ని తీసుకోవడం వల్ల బరువు పెరగవచ్చు. అలాగే ఇందులో షుగర్ కంటెంట్ ఎక్కువగా ఉండటం వల్ల శరీరంలో కొవ్వు కూడా పెరుగుతుంది. మీరు బరువు తగ్గాలని ప్రయత్నిస్తున్నట్లయితే, మీరు ఖచ్చితంగా చెరకు రసం తాగకూడదు.

**అజీర్ణంతో బాధపడుతుంటే చెరుకు రసం తాగకండి:** జీర్ణవ్యవస్థ బలహీనంగా ఉన్నవారు చెరుకు రసాన్ని తీసుకోకూడదు. ఇందులో ఉండే పోలికోసనాల్ జీర్ణవ్యవస్థపై చెడు ప్రభావం చూపుతుంది. దీని వల్ల కడుపునొప్పి, వాంతులు, విరేచనాలు వంటి అనేక సమస్యలు వస్తాయి.

**జలుబు, దగ్గు:** జలుబు చేసినా చెరుకు రసం తాగకూడదు. దీని వాడకం వల్ల జలుబు, దగ్గు సమస్య పెరుగుతుంది. దీన్ని తీసుకోవడం వల్ల గొంతు నొప్పి మరియు తలనొప్పి కూడా వస్తుంది.

## నికోలస్ పూరన్ విధ్వంసకర బ్యాటింగ్..



ఈ సీజన్ లో ఆఖరి మ్యాచ్ ఆడుతోన్న లక్నో సూపర్ జెయింట్స్ బ్యాటర్లు అదరగొట్టారు. ముంబై బౌలర్లపై విరుచుకుపడుతూ ఫోర్ల, సిక్సర్ల వర్షం కురిపించారు. ముఖ్యంగా నికోలస్ పూరన్ 29 బంతుల్లో 75 పరుగులు చేశాడు. ఇందులో 5 ఫోర్లు, 8 సిక్సర్లు ఉన్నాయి. అలాగే కెప్టెన్ కేఎల్ రాహుల్ 41 బంతుల్లో 55 ( 3 ఫోర్లు, 3 సిక్సర్లు) అర్ధ సెంచరీతో రాణించాడు. దీంతో నిర్ణీత 20 ఓవర్లు ముగిసే సరికి లక్నో సూపర్ జెయింట్స్ 6 వికెట్ల నష్టానికి 214 పరుగులు చేసింది. పూరన్ , రాహుల్ ల జోరు చూస్తుంటే లక్నో స్కోరు 250 పరుగులు దాటుతుందని పించింది. కానీ వీరిద్దరూ ఔటైన తర్వాత లక్నో వరుసగా 3 వికెట్లు కోల్పోయింది. అయితే ఆఖరి ఓవర్లలో ఆయుష్ బదోనీ, కృనాల్ పాండ్యా కొన్ని మెరుపు లు మెరిపించారు. దీంతో లక్నో స్కోరు 200 పరుగుల మార్కును చేరుకోగలిగింది. ముంబై బౌలర్లలో నువాన్ తుషార, పీయూష్ చావ్లా చెరో 3 వికెట్లు పడగొట్టారు. కాగా ఈ మ్యాచ్ లో స్థానం దక్కించుకున్న అర్జున్ టెండూల్కర్ బౌలింగ్ లో నిరాశ పర్చాడు. 2.2 ఓవర్లలో 22 పరుగులు సమర్పించుకున్నాడు.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9347445050,RNI APTEL/2012/45237..